తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
8 మార్చి 2025
సంపుటి : 253
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు



## డీలిమిటేషన్ తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు

- దక్షిణ భారతంలో బీజెపీకి 29 ఎంపీ సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం
- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ తరంగాలు

దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు.

-మిగతా 2 లో



# 10 న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

### ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

హైదరాబాద్,

గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు.

-మిగతా 2 లో



# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

హైదరాబాద్, తరంగాలు

త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా

-మిగతా 2 లో



# తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

- ఇద్దరు నాన్‌క్యాడర్ ఎస్పీలు కూడా..
- కరీంనగర్ సీపీగా గౌస్ ఆలం
- నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య
- రామగుండం సీపీగా అంబర్‌కిషోర్ ఝా

హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్

-మిగతా 2 లో

# నేడు అఖిలపక్ష భేటీ



- ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్
- కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి

హైదరాబాద్,తరంగాలు

పార్లమెంట్ మలివిడత సమావేవ్యాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

-మిగతా 2 లో



# మహిళల సాధికారితకు పెద్దపీట

- వారు స్వయం శక్తితో ఎదగాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ రాజ్యంలో మహిళల ఆర్థికాభివృద్ధి
- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీతక్క

హైదరాబాద్,

రాషట్ర మహిళలకు మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన

-మిగతా 2 లో



# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

- ఏప్రిల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం

హైదరాబాద్ :

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ

-మిగతా 2 లో

# ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

- 5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్
- కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం
- సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం

హైదరాబాద్,తరంగాలు

ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది.

-మిగతా 2 లో



జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

(మొదటి తరువాయి)

ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ పక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా

ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోదీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మాదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

(మొదటి తరువాయి)

అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గ్జజె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# నేడు అఖిలపక్ష భేటీ

(మొదటి తరువాయి)

అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.

అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు

# ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

(మొదటి తరువాయి)


దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సామ కృషి కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామా రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# 10 న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

(మొదటి తరువాయి)

గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

# తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ




(మొదటి తరువాయి)

ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

# మహిళల సాధికారితకు పెద్దపీట



(మొదటి తరువాయి)

వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అభిప్రాయపడ్డారు. పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని సీతక్క చెప్పారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. 21 వేల కోట్లకు పైగా రుణాలిచ్చాం.. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

(మొదటి తరువాయి)

రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి





-రాష్ట్ర రెవెన్యూ శాఖా పొంగులేటి

-పంటలు ఎండిపోకుండా ప్రణాళికాబద్ధంగా సాగునీటిని సరఫరా చేయాలి

-నీటిపారుదల శాఖకు సంబంధించి మంజూరైన పనులను గ్రౌండ్ చేయాలి

-రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

-మద్దులపల్లి మార్కెట్ రోడ్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 7 (తరంగాలు) ఖమ్మం:**
ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు,త్రాగునీటి సరఫరా,మున్నేరు రిటైనింగు వాల్,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...ఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని,పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని అన్నారు. నాగార్జున సాగర్,పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని,నీరు వృధా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు .సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు.భక్త రామదాసు,సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు.జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు.నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 176 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరపాలని అన్నారు.భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ చేయాలని మంత్రి సూచించారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రిటైనింగ్ నిర్మాణ పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ అప్డేట్స్ తనకు అందజేయాలని మంత్రి అన్నారు.మున్నేరు నదికి నిర్మించాల్సిన 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ లో 7 కిలోమీటర్ల మేర ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని,ప్రస్తుతం ఇక్కడ పనులు లక్ష్యాల మేరకు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు.చీ మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి క్షేత్ర వాస్తవిక నివేదిక అందించాలని అన్నారు.రాబోయే వేసవి కాలంలో ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి ఇబ్బంది ఉందని వార్త రావద్దని,మిషన్ భగీరథ ద్వారా లేదా స్థానిక వనరుల ద్వారా త్రాగునీటి సరఫరా పటిష్టంగా అందేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి అన్నారు.మద్దులపల్లి మార్కెట్ రోడ్డు అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తిచేసి రోడ్లు భవనాల శాఖ అధికారులకు సదరు భూమి అప్పగించాలని మంత్రి తెలిపారు.రోడ్డు నిర్మాణంలో ఎక్కడైనా పేదలు ఇండ్లు కోల్పోతే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మంజూరు చేయాలని అన్నారు.రోడ్లు భవనాల శాఖ పరిధిలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల శాశ్వత మరమ్మత్తులు టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని అన్నారు.పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేని పేదలు ఎవరైనా ఉంటే వారికి చేయూత నిచ్చి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత,ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు,ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు,వివిధ శాఖల ఇఇ లు యుగంధర్,అనన్య,పుష్పలత,వాణిశ్రీ,డిఇ లు,ఏఇలు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 7(తరంగాలు) ఖమ్మం :**
వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళు న్నామన్నారు.అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది.వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది.ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## జర్నలిస్ట్ గుర్రం మల్లేష్ సోదరి మృతి

ఆర్థిక సహాయం అందజేసిన కే హెచ్ ఆర్ ఫౌండేషన్



**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రం మల్లేష్ నేత సోదరి తుంగతుర్తి మండలం గానుగ బండ వాస్తవ్యురాలు యలగందుల రమాదేవి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు . విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు , కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా కొప్పుల హరిదీప్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ గుర్రం మల్లేష్ సోదరి యలగందుల రమాదేవి ఆత్మకి శాంతి చేకూరాలని మృతురాలి పిల్లలకు భవిష్యత్తులో అండగా ఉంటామని అన్నారు . మా సోదరి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం చేసిన కొప్పుల హరిదీప్ రెడ్డికి నేటి సామాన్యుడు దిన పత్రిక రిపోర్టర్ గుర్రం మల్లేష్ నేత కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కే హెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు , మృతురాలి కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు .

## 6 లక్షల సబ్సిడీతో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ





-రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి

-ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-60 శాతం సబ్సిడీ తో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద మహిళలకు పంపిణీ

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 7 (తరంగాలు) ఖమ్మం : కూసుమంచి :**
6 లక్షల సబ్సిడీ తో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మహిళా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయం వాహనాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళల స్వావలంబన దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన మహిళలకు 10 లక్షల రూపాయలు విలువ చేసే సంచార చేపల విక్రయం వాహనంను అందిస్తున్నామని అన్నారు.6 లక్షల రూపాయల సబ్సిడీ,3 లక్షల రూపాయలు లబ్ధిదారుని వాటా,లక్ష రూపాయల సెర్ఫ్ బ్యాంక్ లింకేజీ రుణాలతో ఇట్టి వాహనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఇట్టి యూనిట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్,ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు విలేఖరి రమేష్ ని పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా



**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, ఈనాడు విలేఖరి బొజ్జ రమేష్ తల్లి బొజ్జ చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుక్రవారం రమేష్ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. జర్నలిస్ట్ రమేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు బోట్ల నర్సింగరావు, కార్యదర్శి కొల్లూరు మల్లేష్, కోశాధికారి మమ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటిపైన ఎంపీడీఓ ఆఫీసులో సమీక్ష సమావేశం

**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో తాగునీటిపైన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో ఎంపీడీఓ జె రాములు నాయక్ మాట్లాడుతూ ఎండకాలం ప్రారంభం నుంచే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కావున గ్రామాల్లోని వార్డులలో పర్యటించి ప్రజల నుంచి సమాచారం సేకరించి నీటి సమస్య ఏర్పడకుండా చూడాలని కోరారు.ఈ సమావేశంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ ఇంచార్జీ ఎంపిఓ ఎల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఖప్రాయపల్లి ఎంపీపీఎస్ లో స్వపరిపాలన దినోత్సవం





**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఖప్రాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ హెూదాలలో పనిచేసినరు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆలేరు కనకదుర్గ మాత ఆలయంలో అన్నదానం





**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శుక్రవారం రోజున శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ చేసిన ఆలేరు పట్టణానికి చెందిన సురుగు వెంకటేష్ మహేశ్వరిలు. ఆలేరు భాను మెస్ వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని ఆలయ కమిటీ సభ్యులు కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎవరైనా భక్తులు వారి పెళ్లి రోజు మరియు పుట్టినరోజు సందర్భంగా ఎవరి పేరునైనను అన్న ప్రసాదం వితరణ చేయు భక్తులు 4000/-ల రూపాయలు చెల్లించినచో ఆ రోజు అన్న ప్రసాదం వితరణ చేయబడుతుంది అని ఆలయ కమిటీ తెలిపారు. ప్రతి శుక్రవారం అన్న ప్రసాదం వితరణ చేయబడుతుంది అని భక్తులు గమనించి చేయడానికి ముందుకు వచ్చే భక్తులు ఆలయ కమిటీ సభ్యులను కలిసిన పూర్తి వివరాలు తెలియజేయగలమనీ అన్నారు.అనంతరం అన్న ప్రసాదం వితరణ దాతలను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.

# తాజ్ పూర్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్




**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో గల మండల్ పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా బాధ్యత నిర్వహిస్తూ తోటి విద్యార్థులకు భోదన నైపుణ్యంతో బోధించడం జరిగింది. మిగతా విద్యార్థులు ఉత్సాహంగా ఆకట్టుకున్నారు స్వయం స్వపరిపాలన దినోత్సవంలో జిల్లా విద్యాధికారిగా రేహాన్, మండలం విద్యాధికారిగా కౌశిక్, ప్రధానోపాధ్యాయులుగా సుహాన మరియు ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాల్గొని స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావితరాలకు పునాదులని, బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు , పాఠశాలకు మరియు మన గ్రామానికి మంచి పేరు తీసుకొని వస్తారని ఆశిస్తున్నానని విద్యార్థులను ఆశీర్వదిస్తూ వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్నీ కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్




**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ స్పెషలాఫీసర్ అడిషనల్ కలెక్టర్ గంగాధర్ని మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. గత ప్రభుత్వంలో మంజూరైనటువంటి 18 కోట్ల 80 లక్షలు రూపాయలు మంజూరై టెక్నికల్ సాంక్షన్ అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఆమోదం కూడా పొంది ఉన్నది. అట్టి పనులు టెండర్ పెట్టే ప్రయత్నంలో ఎన్నికల కోడ్ రావడం వల్ల ఆగిపోవడం జరిగింది. అట్టి పనులు వెంటనే ప్రారంభించాలని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. కానీ అట్టి విషయంపై ఎమ్మెల్యే దగ్గర ఎలాంటి స్పందన కనబడ లేదు. ఏది ఏమైనా మొత్తం 18 కోట్ల 80 లక్షలు రూపాయలలో 3 కోట్ల 80 లక్షలు టెండర్ కూడా అయింది. మిగతా 15 కోట్లు టీయూఎఫ్ఐడిసి నిధులు వెనక్కి పోయే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే టెండర్ పెట్టించి పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గంగాధర్ని కోరడం జరిగింది. ఈ విషయంపై మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పర్ శంకరయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి టీయూఎఫ్ఐడిసి నిధులు 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. అట్టి నిధుల నుండి మున్సిపల్ భవన నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయలు , 9 కోట్ల రూపాయలు స్ట్రాం వాటర్ డ్రైన్, మరియు 3 కోట్ల రూపాయలతో ఆలేరు పట్టణంలోని రెండు వైపులా ఫుట్పాత్ కొరకు సిసి రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేయించి అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ కూడా తీసుకురావడం జరిగింది. అవే కాకుండా ఆలేరులో ముంపు ప్రాంతమైన 11వ వార్డు 12వ వార్డు సంబంధించిన ప్రాంతంలో1 కోటి 90 లక్షల రూపాయలతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పత్తి బీరప్ప ఇంటి దగ్గర నుండి వయా కుమ్మరి వాడ నుండి ఈదమ్మ గుడి రైల్ ట్రాక్ వరకు పర్రె కాలవ నుండి వచ్చే నీరు వెళ్లిపోయే విధంగా పెద్ద డ్రైనేజీ నిర్మాణం కొరకు మంజూరు చేయించి టెండర్ కూడా పిలవడం జరిగింది. అట్టి కాంట్రాక్టర్ను వెంటనే పిలిపించి పనులు మొదలుపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పేసి కోరడం జరిగింది. అంతేకాకుండా 70 లక్షల రూపాయలతో ఎనిమిది తొమ్మిది వార్డుల్లో స్ట్రాం వాటర్ డ్రైనేజీ నిర్మాణము, మరియు 25 లక్షల రూపాయలతో రెండు చౌరస్తాలు జంక్షన్ ఇంప్రూవ్మెంట్ చేయడానికి కూడా టెండర్ పిలవడం జరిగింది. సదరు కాంట్రాక్టర్ను వెంటనే పిలిపించి పనులు ప్రారంభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదరపు కలెక్టర్ని మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య పలు విధాలుగా సమస్యలు వివరించడం జరిగింది . సదరు కాంట్రాక్టర్ స్పందించని ఎడల 60 సి కింద క్యాన్సల్ చేసి వేరే ఏజెన్సీకి అప్పజెప్పి పనులు ప్రారంభించే విధంగా షటిల్ తీసుకోవాలని కోరడం జరిగింది. దానితోపాటు సిబ్బందికి నెల నెల జీతాలు రావడం లేదు.రాసిన చెక్కులు పాస్ కావడం లేదు. కాబట్టి సంబంధిత శాఖ ద్వారా మాట్లాడి వారికి ఇబ్బంది కలగకుండా ప్రతినెల ఐదు తారీకు లోపల జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధి గాంచిన యాదగిరిగుట్ట ఆలయానికి టీటీడీ తరహాలో ట్రస్ట్ బోర్డు

**-ట్రస్టు బోర్డు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం**

**-యాదగిరిగుట్టకు టీటీడీ తరహాలో స్వయంప్రతిపత్తి**

**-రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనికి ఆలయం**

**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. యాదగిరిగుట్టకు టీటీడీ తరహాలో స్వయం ప్రతిపత్తి రానుంది. ఆలయం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉండనుంది. యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్ట్ బోర్డు, పదవీకాలం, నిధులు, ఉద్యోగ నియామకాలు,బదిలీలకు సంబంధించిన సర్వీస్ రూల్స్, ఈవోగా ఏ స్థాయి అధికారి ఉండాలనే వివరాలను మంత్రివర్గంకు నోట్ రూపంలో అందించారు. దేవాదాయ శాఖ చట్టం-1987లోని చాప్టర్ 14 కింద ఈ దేవస్థానాన్ని చేర్చారు. ఈ మేరకు అసెంబ్లీలో చట్టసవరణ చేయనున్నారని సమాచారం. యాదగిరిగుట్ట దేవస్థానానికి ఈవోగా ఐఏఎస్ అధికారిని, లేదంటే అదనపు కమిషనర్, ఆపై స్థాయి అధికారిని నియమించాలని మంత్రివర్గానికి సమర్పించిన నోట్లో పేర్కొన్నారు. బోర్డుకు చైర్మన్తో పాటు 10 మంది సభ్యులను నియమిస్తారు. ఇందులో ఒకరు ఫౌండర్ ట్రస్టీ కాగా, తొమ్మిది మందిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఎక్స్అఫీషియో సభ్యులు కూడా ఉంటారు.

# మార్చి 28 న పార్లమెంట్ ముందు ధర్నా ను జయప్రదం చేయండి:ఎఐటియుసి

**-సంక్షేమ బోర్డు రద్దు చేసే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి..**

**-చలో ఢిల్లీ ధర్నా కరపత్రాల ఆవిష్కరణ**



**పాలేరు ఆర్సీ 07మార్చి (తరంగాలు).** కూసుమంచి: బిల్డింగ్, ఇతర నిర్మాణ రంగాల వర్కర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ.. ఎఐటియుసి ఆధ్వర్యంలో మార్చి 28వ తేదీన నిర్వహించబోయే చలో ఢిల్లీ పార్లమెంట్ ముందు మహా ధర్నాను జయప్రదం చేయాలని, జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ అన్నారు. శుక్రవారం చలో ఢిల్లీ కరపత్రాలను సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, బిల్డింగ్ వర్కర్స్ తో కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమానికి మండలం నుండి వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, వీరన్న, రవీందర్, బాన్ను, శ్రీకాంత్, నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మండలం లోని ప్రతి గ్రామానికి గోదారి జలాలు

**-బస్వాపురం, గచ్చు బాయ్ చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని ప్రతి చెరువును గోదావరి జలాలతో నింపి ప్రతి ఎకరా కాపాడుకుంటామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం బస్వాపురం ప్రాజెక్ట్ నుండి గచ్చు బాయ్ చెరువులకు గోదావరి జలాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నిండిన చెరువులను శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండలంలోని గచ్చు భాయి రైతులతో కలిసి చెరువులను పరిశీలించారు. గోదావరి జలాలకు పూలు కుంకుమతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన వరి పంటను సాగునీరు ప్రతి ఎకరాకు గోదావరి జలాలను జిల్లాలో అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, గత ప్రభుత్వంలో చేయలేని సాగునీటి వ్యవస్థను పునరుద్ధరణ పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు రైతులకు తెలిపారు. రైతులు ఆందోళన పడవలసిన పనిలేదని త్వరలోనే కాళేశ్వరం జలాలు అన్ని గ్రామాలకు అందనున్నాయిని తెలిపారు. శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డితో సాగునీటి కోసం గోదావరి జలాలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లామని మంత్రి సానుకూలంగా స్పందించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కాలువ ద్వారా గచ్చుబాయి చెరువు నింపి పెంచికల్ పహాడ్, రామచంద్రాపురం, కేసారం, బాలంపల్లి, చందుపట్ల, కుమ్మరిగూడెం, వీరవెల్లి గ్రామాల చెరువులకు నీరు విడుదల చేసిన సందర్భంగా నీటి ప్రవాహాన్ని రైతులతో కలిసి పరిశీలించి గంగమ్మ తల్లికి పూజలు చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీటి విడుదలపై రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేసి చిస్తీ,మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, పల్లపు యాదగిరి, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ : రఘం నారరాజు RNI . TELTEL / 2022 / 83463 జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# మహిళలు లేనిదే సృష్టి లేదు

**-డాక్టర్ సురేష్ కుమార్**

**-మహిళా దినోత్సవంలో క్రీడా బహుమతులు ప్రదానోత్సవం**




**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** మహిళలలు లేనిదే సృష్టి లేదని డాక్టర్ సురేష్ కుమార్ మహిళా శక్తిని కొనియాడారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో శ్రామిక మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సమాజ మనుగడలో స్త్రీ పాత్ర చాలా గొప్పదని తల్లిగా , చెల్లిగా , ఇల్లాలుగా ఇలా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ ఓర్పు సహనంతో కుటుంబాన్ని ముందుకు నడిపించడంలో అమ్మ పాత్ర మరవలేనిదని కొనియాడారు. కుటుంబ బాధ్యతలు చూస్తూనే వివిధ వృత్తులలో డాక్టర్ గా , యాక్టర్ గా , కలెక్టర్ గా , టీచర్ గా , పోలిస్ గా మరియు సైన్యంలో, గగనతలంలో సైతం మహిళలు ఎందెందు వెతికినా అందందు కనబడతారని కొనియాడారు. ఈసందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడిన రోజు మహిళా దినోత్సవం అని మహిళలపై పని భారాన్ని తగ్గించాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళా హక్కులకోసం పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు కమ్యూనిస్ట్ చైతన్యంతో ఆనాడు పోరాటాలు నిర్వహించి మహిళలలకు ఓటు హక్కు , కార్మిక చట్టాల సాధన లాంటి అనేక హక్కులు నాడు సాధించుకున్నారని ఆ పోరాటాల వల్లనే నేడు ప్రపంచవ్యాప్త మహిళా దినోత్సవంగా మారిందని తెలియజేశారు. ఆధునిక కాలంలో మహిళ మళ్లీ బానిసత్వంలోకి నెట్టి వేయబడుతుందని వరకట్న వేధింపులు, అత్యాచారాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం ఇలా అనేకం నేటి ఆధునిక రూపాలని తెలియజేశారు. సిఐటియు జిల్లా కార్యాలయం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు మహిళలలకు పనిభారం తగ్గించాలని , కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య , మాయ కృష్ణ , అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న , సిలివేరు రామకుమారి, గ్రామ పంచాయితీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ , ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష , కోశాధికారి పుష్ప , నాయకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలతో తల్లడిల్లుతున్న రైతులు



**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా నీళ్లు లేక ఎండిన పంట పొలాలు, తోటలు దర్శనమిస్తున్నాయని, పంటలు ఎండిపోయి రైతులు బోరున విలపిస్తున్నా అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం గుండాల మండలంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాటను విజయవంతం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**




**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున సిపిఎం ఆలేరు పట్టణ కమిటీ సమావేశము వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల సాధన కోసం ఈ నెల 4 న ప్రారంభమైన సిపిఎం పోరుబాటను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పోరుబాట సందర్భంగా ఆలేరు పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలను కలిసి ఇంటింటి సర్వే ద్వారా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని అన్నారు. ఆలేరు పట్టణ ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు బీడీ కార్మికుల పెన్షన్లు వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు ఇవ్వకపోవడం వలన ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని అన్నారు. అంతే కాకుండా ఆలేరు నియోజకవర్గ కేంద్రం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని మౌలిక వసతుల కల్పనలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. గత సాధారణ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, ఆలేరు పట్టణ ప్రజలకు కలగానే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పోరు బాటలో భాగంగా పట్టణంలోని ప్రతి సమస్యను గుర్తించి వాటి సాధన కోసం జరిగే ప్రజా పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, పట్టణ నాయకులు మోరిగాడి రమేష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరి గాడి చంద్రశేఖర్, ఘనగాని మల్లేశం, రాజేష్, కాసుల నరేష్ ,వడ్డేమాన్ విప్లవ్, మాదాని నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి ఎల్మీనేటీ మాధవరెడ్డి 25వ వర్ధంతి





**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి కీర్తిశేషులు ఎలిమినేటి మాధవరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజు భువనగిరి మండలం వనపర్తి గ్రామంలో మాధవరెడ్డి స్మారక ఘాట్ వద్ద పూలువేసి నివాళులు మరియు భువనగిరి పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్ద మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి, తాజామాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాధవ రెడ్డి భువనగిరి సమితి ప్రెసిడెంట్ నుండి శాసనసభ్యులు మరియు మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హెూం మంత్రిగా ఈ యొక్క ప్రాంతం నుండి వారు భువనగిరి ప్రజలకు ఎన్నో సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎనబోయిన ఆంజనేయులు, పెంట నరసింహ, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, పగిడిమర్రి వీరేశం,ఇక్బాల్ చౌదరి, ఇటబోయిన గోపాల్, తాడురి భిక్షపతి,సామ రాజేందర్ రెడ్డి, యట కుమార్, వల్లపూ విజయ్, దొప్ప వెంకటేశ్,దండబోయిన్ బాలరాజు,మాటూరి ఆంజనేయులు,మోతే మనోహర్, ఇఫ్రాన్,కట్కూరి నరేష్,బచ్చు వెంకటేశ్,ఉన్నారు

# బీబీనగర్ ఎయిమ్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి









**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో ఉన్న ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బీబీనగర్ (ఎయిమ్స్, బీబీనగర్)ను భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారు. వాళ్లకు ఎటువంటి ట్రీట్మెంట్ అందుతుంది. అవసరమైన పేషెంట్ లకు ఆపరేషన్లు చేస్తున్నారా లేదా అని ఆరా తీసారు. క్యూ లైన్ లో నిల్చున్న ప్రతి పేషెంట్ ను పలకరిస్తూ, డాక్టర్ లు సమయానికి వస్తున్నారా అని ఎక్యుమెంట్స్ ఉన్నాయా?సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అడిగి తెలుసుకున్నారు. ఎయిమ్స్ లో సిబ్బంది నియామకం జరుగుతుందా, జరిగితే ఎ ప్రాతిపాదికన జరుగుతుంది. దీనిని ఎ ఏజెన్సీ నిర్వహిస్తున్నది. దినిలో లోకల్ వాళ్ళకి ఎంత వరకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సిబ్బంది నియామకంలో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటివి జరగకుండా పారదర్శకంగా ఉండాలని అన్నారు. మిగతా సివిల్ వర్క్స్ ఎంత వరకు పూర్తి అయ్యింది, పూర్తి కాకా పోతే ఎప్పటి వరకు పూర్తి అవుతుంది. పేషెంట్ లకు అన్ని సౌకర్యాలతో బిల్డింగ్ లు అందుబాటులోకి ఎప్పుడు వస్తాయి అని అడిగారు. బిల్డింగ్ నిర్మాణాలు తర్వాగ పూర్తి చేస్తామని గంతలో చెప్పిన వాయిదాలు దాటిపోయాయి అని గుర్తు చేస్తూ తర్వగా పూర్తి చేయాలని ఆదేశించారు. బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ విపిన్ వర్గీస్ పాల్గొన్నారు.

# కేసీఆరే మళ్లీ సీఎం కావాలని రైతులు గట్టిగా కోరుకుంటున్నారు




## డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో కోతకు వచ్చిన పంటలు నీరు అందక, లో వోల్టేజ్ తో మోటార్లు సరిగా నడవక పూర్తిగా ఎండిపోయిన పంటలను చూస్తుంటే ఏడుపొస్తోందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన యువరైతు ఎమ్మ శ్రీకాంత్ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతును పరామర్శించారు. ఇప్పటి వరకూ ఎంత పెట్టుబడి పెట్టావని రైతును అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని రాబోయేది కేసీఆర్ పాలనేనని మీకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. శ్రీకాంత్ తన భార్య మెడలో నుంచి బంగారాన్ని కుదవబెట్టి వ్యవసాయం చేస్తే నాలుగు ఎకరాల భూమి పూర్తిగా ఎండిపోయింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధతతో కాళేశ్వరం



జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కస్సుతో రేవంత్ రెడ్డి రైతులను అరిగోసా పెట్టిస్తున్నాడని మండిపడ్డారు. రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోనే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీళ్లు తీసుకొచ్చామని నా పేరు నీళ్ల ఐలయ్య అని ప్రగల్బాలు పలుకుతున్నాడని మండిపడ్డాడు. నీళ్ల ఐలయ్య కాదని కరువు తెచ్చిన ఐలయ్య అని అన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు. త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీష్ రావు కేటీఆర్ సిద్ధమవుతున్నారని అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, రైతుల పరుస్థితి బాగాలేదన్నారు. కేసీఆర్ పాలనలో పంటలు ఎండిపోయిన దాఖాలాలు లేవన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు సరైన సమయంలో విడుదల చేస్తే ఈ దుస్థితి ఉండేది కాదు. లో ఓల్టేజీ కరెంట్ కారణంగా పంటలకు నీళ్లు పారడం లేదన్నారు.

# యాదాద్రి భువనగిరి జోన్ నూతన డిసిపిగా అక్షన్ష్ యాదవ్

**ఆలేరు ఆర్సీ, మార్చి 07(తరంగాలు):** రాచకొండ కమీషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర బదిలీ అయ్యారు. శుక్రవారం ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. రాజేష్ చంద్ర కామారెడ్డి ఎస్పీగా బదిలీ అవగా, హైదరాబాద్ కమిషనర్ పరిధిలోని సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న అక్షాంశ్ యాదవ్ ను భువనగిరి డీసీపీగా బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# పదవ తరగతి విద్యార్ధిని విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు వితరణ




**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 07,(తరంగాలు):** ఈనెలలో జరుగనున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండ ప్రశాంతంగా హాజరై చక్కగా రాయాలని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అన్నారు. మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధి రాజిరెడ్డి ద్వారా పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 31మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పరీక్ష ప్యాడ్,రెండు పెన్నులు,పెన్సిల్, షార్పనర్,ఎరేజర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ పది సంవత్సరాల పాఠశాల విద్య లోనే విద్యార్థులు జీవన నైపుణ్యాలనువిద్యా ప్రమాణాలను సాధిస్తారని ప్రతి వ్యక్తి జీవితంలో పాఠశాల విద్య కీలకమైన దశ అన్నారు. విద్యార్థులు పరీక్ష రోజులలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాసి ఎక్కువ మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు గ్రామానికి పేరు తేవాలని కోరారు. పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజిరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని డిక్షనరీలు,టెన్త్ ఆల్ ఇన్ వన్ గైడ్లు, ఎన్ ఎం ఎం ఎస్ ఎస్ పరీక్ష స్టడీ మెటీరియల్, సానిటరీ నాప్కిన్స్, పరీక్ష సామాగ్రి ఇలా అనేక వస్తువులు,నగదు పురస్కారాలను జఫర్ గఢ్ మండలం లోని అనేక పాఠశాలల విద్యార్థులకు అందించామన్నారు.విద్యార్థులు బాగా చదివితే ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అనంతరం విద్యార్థులకు రాజిరెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పసునూరి కవిత, కడారి వసంత,గాదె వెంకటస్వామి,వెంగల జితేందర్, దామెర ఉపేందర్, మోదుగ వనజాత, పోరిక మంజుల, భూక్యా వంశీకృష్ణ, దీకొండ మాధవి, మామూనూరి ప్రశాంత..విద్యార్థులు పాల్గొన్నారు.

# వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**పాలేరు.ఆర్సీ 07మార్చి (తరంగాలు).** వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిగారు మాట్లాడుతూ పేదవారి కలలు నిజం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని, ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది.ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.


# మహిళలను వ్యాపార సరుకుగా మార్చిన పాలకులు




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)** సృష్టికి మూలమైన మహిళలను గౌరవిస్తున్నామనే పేరుతో వ్యాపార సరుకుగా మార్చి అబద్దాలతో కాలమెల్ల తీస్తున్నారని ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన అరుణ మాట్లాడుతూ మన దేశంలో 164 మంది ఎమ్మెల్యేలు ఎంపీలు మహిళలపై అత్యాచారాలు వేధించిన కేసులతో నేడు పరిపాలకులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నేర చరిత్ర ఉన్న ప్రజా ప్రతినిధుల పాలనలో మహిళలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. కొన్నిచోట్ల అధికార పార్టీ నేతలు అధికారులు కూడా మహిళలపై అత్యాచారాలు వేధింపులు హత్యలలో పాల్గొనటం కేసులు నమోదు కావడం సిగ్గుచేటు అన్నారు. కాలం చెల్లిన మనుబీధర్మాన్ని పునరుద్ధరిస్తూ సతీసహగమనాన్ని, వితంతు పునర్వివాహాన్ని అమలు చేయటానికి చూస్తున్నారని అన్నారు. అనేక చారిత్రాత్మక పోరాటాలతో రద్దయిన మూఢ ఆచారాలు అర్థం లేని సాంప్రదాయాలు ఉనికిలోకి తేవటానికి హిందుత్వవాదులు చాప కింద నీరుల వ్యూహాలు పన్నుతున్నారని ఆరాధించారు. పురుషాధిక్య భావజాలం నర నరాన నింపుకున్న కుటుంబ వ్యవస్థ లో అందరూ సమానమే అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని చైతన్యాన్ని తెలుసుకోవాలన్నారు. మరోవైపు మహిళా అందాన్ని వ్యాపార వస్తువుగా మార్చిన బహుళ జాతి కంపెనీలు పెట్టుబడిదారులు విలువలను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. వ్యవస్థ మారినప్పుడు మాత్రమే మహిళలకు అవకాశాలు అమలు అవుతాయని అరుణ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్ల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అందుకోసం జరిగే పోరాటాలలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు కల్తీ ఎర్రక్క అధ్యక్షత వహించగా ముయ్యబోయిన భద్రక్క, పళ్ళ సోమక్క తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాములమ్మ, లక్ష్మి, ఎలేంద్ర, రమ, నాగలక్ష్మి, విజయ, రాధమ్మ, ఏలెంద్ర రాములమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఎల్ ఆర్ ఎస్, లేఔట్స్ ప్లాట్స్ ల క్రమబద్ధీకం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)** శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుండి ఎల్ఆర్ఎస్, లేఔట్స్ క్రమబద్ధీకరణపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి బుద్ధప్రకాష్ జ్యోతి, అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఎల్ ఆర్ ఎస్, అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం ద్వారా ప్రజలకు లబ్ది ఇచ్చే విషయంపై అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో పూర్తి ప్రచారం నిర్వహించి, 25% సబ్సిడీ పై విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు,జిల్లాలో మున్సిపల్ పరిధిలో గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక హెల్ప్ డేస్కులు ఏర్పాటు చేయాలన్నారు, లబ్దారులు డాక్యుమెంట్ రైటర్లు, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు, ఫీజు కట్టిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల ప్రొసీడింగ్ కాపీలు చేయాలన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు,డీపీఓ హరిప్రసాద్, డిటిసిపిఓ సాయిరాం, మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు ఎన్.రవీందర్, పి. శాంతి కుమార్, నరేష్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి.







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం నుండి నెహ్రూ సెంటర్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ఎమ్మెస్పి, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో డప్పులతో మాదిగల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ పోరాటం గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ షమీం అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిషన్ లోని లోపాలను సవరించుకోవాలని అదేవిధంగా ఎస్సీలను ఏ బి సి అనే మూడు గ్రూపులుగా కాకుండా, నాలుగు గ్రూపులుగా ఏర్పాటు చేయాలని అలా చేస్తేనే ఎస్సీ లో ఉండబడే 59 ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అలాగే ఈ రాష్ట్రంలో అత్యధికంగా ఉండబడినటువంటి మాదిగల కులానికి మంత్రివర్గంలో ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ, మహబూబాబాద్ మండల తహసిల్దార్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ, ఎంఎస్పి మహిళ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, మాదిగ ఎమ్మార్పీఎస్ మహబూబాద్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్ మాదిగ, మహబూబాబాద్ నియోజకవర్గ ఎంఎస్పి ఇన్చార్జ్ సోమయ్య మాదిగ, సీనియర్ రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకురాలు బోడ సుమిత్ర, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు ఇనుగుర్తి మణమ్మ మాదిగ, మంద సావిత్ర మాదిగ, ధైద వెంకటమ్మ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పులి సతీష్ మాదిగ, కందిపాటి బిక్షపతి మాదిగ, గంట శ్రీనివాస్ మాదిగ, దాసరి సంజీవ మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు చల్లగొల్ల వెంకటేశ్వర్లు, వివిధ మండలాల నుంచి పాల్గొన్నటువంటి గుగ్గిళ్ళ నవీన్ మాదిగ, మాతంగి అనిల్ మాదిగ, అయినాల వెంకన్న మాదిగ ,సోమారపు లింగన్న మాదిగ, శేషం కిరణ్ మాదిగ ,శ్రీ పాలు,ఉపేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్త్రీ పురుష సమానత్వం కై పోరాడాలి

**-పి ఓ డబ్ల్యు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలకుంట్ల దుర్గమ్మ**



**తొర్రూర్ ఫిబ్రవరి 7 తరంగాలు న్యూస్**

సమాన పనికి సమాన వేతనకై ఉద్యమించాలి పి ఓ డబ్ల్యు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలకుంట్ల దుర్గమ్మ మాట్లాడుతూ తొర్రూరు మండలం లో జరిగిన పిఓడబ్ల్యూ పిలుపులో భాగంగా మార్చి 8న శ్రామిక మహిళల పోరాట దినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు ధర్నాలు సదస్సులు గ్రూపు మీటింగ్లు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు శ్రీ పురుష సమ్మె భావజాలాన్ని వ్యతిరేకించాలని సమాన పనికి సమాన వేతనం వేతనకై పోరాడాలని ఆధిపత్య పేతురు సామ్య భావజాలన్నీ వ్యతిరేకించాలని సమాన పనికి సమాన వేతనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు కాగర్ పేరుతో ఆదివాసి మహిళలపై జరుగుతున్న మరణకాండాలను తక్షణమే ఆపాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుకై ఉద్యమించాలని పిఓడబ్ల్యూ పిలుపునిస్తుందన్నారు శ్రీ ఆర్థిక రాజకీయంగా సాంఘిక సంస్కృతికంగా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని అప్పుడే శ్రీ జాతి అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని అన్నారు కానీ పాలక ప్రభుత్వాలు మహిళలను ఆట బొమ్మల చూస్తున్నారనే తప్ప వారి హక్కులను పూర్తిగా హరిస్తూ పురుష ఆధిపత్య భావజాలంతో స్త్రీని వంటింటి కుందేలు లాగా భరిస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను నర్సుల సమస్యలను మున్సిపల్ వర్క్ సమస్యలను సాగిరి పని చేసే మహిళల సమస్యలను భవన నిర్మాణంలో రంగంలో పనిచేస్తున్న మహిళల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి నీ అందుకోసం ప్రతి ఒక్క మహిళ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా గురుహింసలకు వ్యతిరేకంగా వరకట్న వేధింపులకు వ్యతిరేకంగా అన్ని రంగాల ఇన్సూన్సులకు వ్యతిరేకంగా ఇతర కుల వర్గ జండాలకు దశాబ్దాలుగా శ్రామిక మహిళా పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మార్చి 8 ని పోరాట స్తుతితో ముందుకు సాగాలని ప్రగతిశీల మహిళా సంఘం పిలుపునిచ్చింది పోరాడి సాధించుకున్న హక్కులను చేసే పాలకులకు దీటుగా సమస్యలపై పోరాడవలసిన అవసరం ఉందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీలత పుష్ప జయమ్మ వెంకటలక్ష్మి పూజిత సువర్ణ సులోచన పాల్గొనడం జరిగింది

# నేడు జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

**-రవీంద్రశర్మ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి,**
**-సురేష్ సెక్రెటరీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)**




దేశవ్యాప్తంగా పెద్దఎత్తున జరిగే జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా, శనివారం అనగా తేది:08-03-2025 రోజున మహబూబాబాద్ జిల్లాకోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అదేశాలమేరకు సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాసేవాధికార సంస్థకు సెక్రటరీ అయిన సురేష్ మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉన్నాయని అన్ని కేసులను సాధారణ పద్ధతిలో పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకనే జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకుని రాజీపడగలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మహబూబాబాద్ సబ్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు దేవేందర్, సర్వయ్య, రాజేష్, రవి కుమార్ మరియు కోర్ట్ కానిస్టేబుల్స్ హాజరయ్యారు.

# ఉపాధి హామీ పనులు జాడ లేదు



**నల్లబెల్లి / మార్చి7 తరంగాలు:**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పంటలు ఆశినంత మేరకు పండలేదు పత్తి పంట లద్ది పురుగు,గులాబీరంగు పురుగుతొ పంట పండక కూలీలకు పని లేదు,ఎలాగైనా మిర్చి పంట తో నైన కూలీలకు సరిపడా పని దొరుకుతుంది అనుకుంటే మిర్చి పంట నల్లి తమరపురుగు వల్ల కూలీలకు పని లేకుండా చేయటమే కాకుండా రైతులను నిండా ముంచింది. రైతులు మొక్క జొన్న పంటలు వేసిన హర్వెస్టర్ తో మొక్క జొన్న కోయటం వల్ల కూలీలకు పని లేకుండా పోయింది. ఏం పనులు లేకుండా ఇబ్బంది పడుతున్నా కూలీలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన ఉపాధి హామీ పథకంలో పనులకు వెళ్దాం అంటే అక్కడ పనులు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఉపయోగకరంగా వుండే చెరువు పూడిక తీత పనులు లేవు. వలస కూలీలకు వెళ్దామంటే ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉన్నందున కూలీలకు ఉపాధి పనులు అయిన కల్పించాలని ఉపాధి హామీ పథకంలో చాలా రకాల పనులు వున్నందున వాటిని గ్రామాలలో ప్రారంభించి మమ్మల్ని ఆదుకోవాలని ఉపాధి హామీ కూలీలు రైతులు కోరుతున్నారు

# సిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి





**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 07,(తరంగాలు):**

ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరిగే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయడంకోసం స్థానిక శాసన సభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదేశానుసారం జఫర్గడ్ మండలం లోని తిమ్మంపేట, లక్ష్మినాయక్ తండా,తీగారం, సూరారం, హిమ్మత్నగర్, తిమ్మాపూర్,గ్రామాల్లో మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో పార్టీ ప్రతి గ్రామంలో యువజన, మహిళా, సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం మండల పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ. ప్రతి గ్రామం నుండి ఒక్కో బూత్ కు 150మందికి తగ్గకుండా బహిరంగ సభకు వచ్చేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారీగా జన సమీకరణతో వెళ్లి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలేరు సబ్ స్టేషన్ మిషన్ భగీరథ త్రాగునీటి ప్రాజెక్టు సందర్శించిన శ్రీనివాసచారి.





**పాలేరు ఆర్సీ 07మార్చి (తరంగాలు).**

పాలేరు, మిషన్ భగీరథ త్రాగునీటి ప్రాజెక్టును శుక్రవారం ఇనుగుర్తి శ్రీనివాసాచారి , విద్యుత్ శాఖ, సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్, ఖమ్మం వేసవికాలం దృష్ట్యా , పాలేరు సబ్ స్టేషన్ మరియు మిషన్ భగీరథ ప్లాంట్ ను సందర్శించి , సంబంధిత విద్యుత్తు మోటార్ల ట్రాన్స్ఫార్మర్లను , లైన్లను సరఫరా పరిస్థితిని, పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు . అనుకోకుండా ఏదైనా సరఫరాలో అవాంతరం ఎదురైనచో , సబ్ స్టేషన్ లో సిద్ధంగా ఉన్న ప్రత్యామ్నాయ లైన్ల నుంచి సరఫరా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి కూసుమంచి ఏడీఈ శ్రీ బి కోక్యానాయక్ , ఏఈ పాలేరు శ్రీ . బి. తావుర్యా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# టీబీ రహిత గ్రామపంచాయతీగా చర్లపల్లి ని గుర్తించాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)**
టీబీ ముక్త్ భారత్ పంచాయత్ వెరిఫికేషన్ లో భాగంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చర్లపల్లి గ్రామపంచాయతీలోని టీబీ రికార్డులను పరిశీలించారు.
ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ గత సంవత్సరంలో నమోదయినటువంటి కేసుల వివరాలను తనిఖీ చేసి గ్రామపంచాయతీ పరిధిలో ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడంతో గ్రామ పంచాయతీ ని టీబి రహిత గ్రామపంచాయతీగా గుర్తింపు కొరకు నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, కోఆర్డినేటర్ అశోక్, సూపర్వైజర్ జయరాం, నోడల్ పర్సన్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఎడవెల్లి మంగమ్మ ,భర్త సత్యనారాయణ రెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ.



**పాలేరు ఆర్సీ 07మార్చి (తరంగాలు).**
కూసుమంచి మండలం పాలేరు గ్రామ మాజీ సర్పంచ్ ఎడవెల్లి మంగమ్మ భర్త సత్యనారాయణ రెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని ఈరోజు పాలేరు వారి స్వగ్రాహం నందు సత్యనారాయణ రెడ్డి ని పరామర్శించి .ఆరోగ్య పరిస్థితి విషయాలు తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని కల్పించారు .ఈ కార్యక్రమంలో కూసుమంచి బి ఆర్ ఎస్. మండల పార్టీ అధ్యక్ష. కార్యదర్శులు,మండల నాయకులు స్థానికులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు ..

# జనరిక్ మందులు కూడా నాణ్యమైనవే

వైద్యాధికారి డాక్టర్ సరోజ






**చెన్నారావుపేట మార్చి 7(తరంగాలు)**
బ్రాండెడ్ మందులకు జనరిక్ మందులకు నాణ్యతలో ఎలాంటి తేడా ఉండదని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఔషధీ దివాస్ ( ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన దినోత్సవం ) సందర్భంగా జనరిక్ మందుల వాడకంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జనరిక్ మందులు మల్టి నేషనల్ కంపెనీల మందులలో ఉండే ఫార్ములా రెండింటిలో సమానంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తక్కువ ధరలో లభించే జనరిక్ మందులు వాడటం వలన ప్రజల పైన ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ జయరాం, సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, సూపర్ వైజర్లు రామెల్, కీర్యా, సువార్త, స్టాఫ్ నర్సులు ఎస్తేర్, హేమలత, ఫార్మసీస్ట్ లీలారాణి, వైద్య సిబ్బంది సురేందర్, లింగమూర్తి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది











**-మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి,**
**-సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలి......**
**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)**
శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు జరిగాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని,విద్య ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు, ఒక



మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి,లు మాట్లాడుతూ సమాజం,కుటుంబంనిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు, వేడుకలకు హాజరైన డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి, డి ఎ వో విజయనిర్మల, జిల్లా రంగాపురం వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, షీ టీమ్స్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద, సిడబ్ల్యుసి మెంబర్ పి.అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి,తదితరులు మహిళా సాధికారత అభివృద్ధిపై మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు,

# డిగ్రీ ఫలితాలలో సమత కళాశాల విద్యార్థుల ప్రతిభ









**తొర్రూర్ ఫిబ్రవరి 7 తరంగాలు న్యూస్**
తొర్రూర్ పట్టణంలోని సమత డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ప్రతిభ కనపరిచారు. వివరాలు ఇలా ఉన్నాయి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో బుధవారం విడుదల చేసిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో సమత డిగ్రీ కళాశాల విద్యార్థులు 57% ఉత్తీర్ణత సాధించారని సమత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఉత్తీర్ణత సాధించిన వారిలో తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్ లో బి జెడ్ సి లో ఏరుకొండ భవ్య శ్రీ 8.60 జిపిఏ, బి ఎస్ సి లో అంగిరేకుల శిరీష 820 జిపిఏ, బికాంలో బొజ్జ ప్రవల్లిక 8.35 జీపీఏ, బిఏ లో వేర్పుల వేణు (రేగుల) 7.61 జిపిఏ సాధించారు. ఈ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన తృతీయ, ద్వితీయ, ప్రథమ సంవత్సర విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి,ప్రిన్సిపాల్ వెంకన్న,అధ్యాపక బృందం అభినందించారు.

# కోనాపురం శివారులో రోడ్డు ప్రమాదం జరిగిన వారిని యం.జి.యం.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన .





గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**చెన్నారావుపేట మార్చి 7 ( తరంగాలు)**
చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం, పలువురికి గాయాలు జరిగాయి. చెన్నారావుపేట మండలం జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ వారిని వరంగల్ యం.జీ.యం.ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయాన్నీ తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాణోత్ ఈర్య,బానోత్ బుజ్జమ్మ,అంగోత్ రాములమ్మ పేషెంట్లను పరామర్శించడం జరిగింది. మరణించిన భూక్య, సుఖ్య కుటుంబాలను మరియు చికిత్స పొందుతున్న కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్లలతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి సంగెం శంకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు జీడిగడ్డ తండ బిజెపి నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు..

# యాసంగి సీజన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం

**కేసముద్రం,మార్చి 07, (తరంగాలు)**
జిల్లా కలెక్టర్ & డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ మహబూబాద్ ఆదేశాల మేరకు,కేసముద్రం మండలం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కేసముద్రం అధ్యక్షతన యాసంగి 2024- 25 సంవత్సరంలో యాసంగి సీజన్ లో వేసినటువంటి మొక్కజొొన్న మరియు వరి పంటల మీద వ్యవసాయ శాఖ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందనీ కేసముద్రం ఎమ్మార్వో దామోదర్ ,తెలిపారు.ఈ సందర్భంగా కేసముద్రం తహసిల్దార్ మాట్లాడుతూ కేసముద్రం మరియు ఇనుగుర్తి మండలాలలో యాసింగి సీజన్లో చెరువులు,బోర్లు,బావుల,ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగు చేసినటువంటి,వరి పంట చిరుపట్ట దశలో,మొక్కజొొన్న పంట హార్వెస్టింగ్ స్టేజిలో ఉన్నందున రైతు సోదరులు మండలాలలో ఉన్నటువంటి అన్ని నీటి వనరులను ఉపయోగించుకొని, యాసంగి సీజన్లో వేసినటువంటి వరి పంటను పండించుకోవాలని సూచించారు.అదేవిధంగా మండల వ్యవసాధికారి కేసముద్రం బి.వెంకన్న, మాట్లాడుతూ కేసముద్రం మండలంలో యాసంగి 2024-25 సీజన్లో 11,385 ఎకరాలలో వరి సాగు చేసినట్లు,ఇనుగుర్తి మండలం లో 5,100 ఎకరాలలో వరి సాగు అయిందని తెలిపారు.అదేవిధంగా కేసముద్రం మండలంలో




మొక్కజొొన్న 8,250 ఎకరాలలో, ఇనుగుర్తి మండలం లో 4,525 ఎకరాలలో సాగు అయిందని తెలిపారు.మొక్కజొొన్న పంట ఇప్పటికే కోత దశకు వచ్చి హార్వెస్టింగ్ ప్రారంభం అయినందున,మొక్కజొొన్న పంటకు వినియోగించే సాగునీరును వరి పంటకు మళ్ళించి ఈ యాసంగి సీజన్లో వేసినటువంటి వరి పంటను కాపాడుకోవాలని సూచించారు.ఇంకొ నెల రోజుల్లో వరి పంట కోతకు వస్తుంది కాబట్టి ప్రస్తుతము యాసంగి సీజన్లో ఉన్న నీటిని,కాలువల ద్వారా గాని, పైపుల ద్వారా గాని,కమతాలవారీగా మడి మడికి నీటిని ఇచ్చుకొని, ఎక్కువ నీరు వృధా కాకుండా వరి పంటను కాపాడుకోవాలని సూచించారు.ఇరిగేషన్ అధికారి రూప్ కుమార్ మాట్లాడుతూ ఈ నెలలో ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా ఈనెల 10వ తారీకు నుంచి 16వ తారీకు వరకు మొదటి విడతగా,అదేవిధంగా,ఈనెల 24 నుంచి 31 వరకు రెండో దఫాగా నీటిని విడుదల ఉంటుందని,కావున ఉన్న నీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, బావులలో మరియు బోర్ల ద్వారా,చెరువు కింద ఉన్నటువంటి, నీటిని పంటకు అవసరం మేరకు మాత్రమే వినియోగించి వరి పంటను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిటీ ఎర్రయ్య, పాల్గొన్నారు.

# కోటగుళ్ళ గణపేశ్వరునికి పట్టు వస్త్రాల బహూకరణ



**గణపురం, మర్చి 07 తరంగాలు:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు గణపురం మండల కేంద్రానికి చెందిన పింగిళి రమేష్ చందర్ రెడ్డి సూర్య మ్మ, దంపతుల కుమారుడు, కోడలు సాదన్ రెడ్డి దీప్తి దంపతులు ఆలయానికి సంవత్సరానికి సరిపడా పట్టు వస్త్రాలను శుక్రవారం బహూకరించారు. గత నాలుగు సంవత్సరాలుగా స్వామివారికి అలంకరించే పట్టు వస్త్రాలను వారు బహుకరిస్తున్నారు. అందులో భాగంగా రూ.16 వేల విలువైన పట్టు వస్త్రాలను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి ప్రతి సంవత్సరం పట్టు వస్త్రాలను అందజేస్తున్న పింగిళి రమేష్ చందర్ రెడ్డి సూర్య మ్మ, సాదన్ రెడ్డి దీప్తి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది





**నర్సంపేట మార్చి 07 తరంగాలు:**
నర్సంపేట నియోజకవర్గంలో గురువారం జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైనారు. నర్సంపేట పట్టణంలోని సర్వాపురం గ్రామానికి చెందిన కదిరి ఎల్లా గౌడ్ పద్మ ల కుమారుడు రజినీకాంత్ రమ్యల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, శీలం వీరన్న, పట్టణ నాయకులు పాల్గొన్నారు. నల్లబెల్లి మండలం పంతులుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏడాకుల స్వరూప రాజిరెడ్డి దంపతుల కుమారుడు శ్రీకాంత్ రెడ్డి శృతిల వివాహం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో జరగగా వారి వివాహానికి పెద్ది హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు



సారంగపాణి, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. నెక్కొండ మండలం బంజరు పల్లె గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాదావత్ వీరన్న నాయక్ బుజ్జి ల కుమారుడు సుధాకర్ మౌనిక ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యులు, మాజీ జెడ్పిటిసి, మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తురకగూడెం సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



**పాలేరు ఆర్సీ 07మార్చి (తరంగాలు)**



కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో శు క్రవారం పాలేరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర పౌర సంబంధాల, రెవిన్యూ ,గృహ నిర్మాణ శాఖ ,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బుర్ర మమత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తున్నారని అన్ని గ్రామాలకు సిసి రోడ్డు నిర్మించడమే కాక త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట మార్చి 07 తరంగాలు:**
నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామ శివారులో గురువారం ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తా పడి ఒకరు మృతి చెందగా ఇద్దరి పరిస్థితి విషమం మరియు పలువురికి గాయాలు అయినాయి. చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండా నుండి నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామానికి మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో గాయపడిన వారు ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బానోతు ఈర్య, బానోతు బుజ్జమ్మ, ఆంగోతు రాములమ్మ లను పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన భూక్య సుక్య కుటుంబాన్ని మరియు చికిత్స పొందుతున్న కుటుంబాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రాణా ప్రతాప్ డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్లతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి సంగెం శంకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, జీడిగడ్డ





తండా బిజెపి నాయకులు హరి తో పాటు తదితరులు ఉన్నారు. నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన బిజెపి మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి వారి అత్తమ్మ పులి ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించే తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి వెంట బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడక వినయ్, మండల నాయకులు పర్వతాలు, గుర్రపు నరేష్, బూతు అధ్యక్షులు బల్లరాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, బానోతు రాజేందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**కేసముద్రం,మార్చి 07, (తరంగాలు)**
కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.విద్యార్థులే ఉపాధ్యాయులు గా మారి పాఠాలు భోదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గా ఈ. కార్తీక్, ఎం.ఈ.ఓ గా ఆసిఫ్ ఉపాధ్యాయులు గా మహారున్నిసా, లహరిక, చైతన్య, స్ఫూర్తి, గౌతమ్, బన్నీ, హేమంత్, ఆదిత్య,చందన, రిశీత్ కుమార్ లు వ్యవహరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల సంపత్ రెడ్డి హాజరై ఉత్తమ బోధన కనబరిచిన వారికి బహుమతులు అందచేయడం జరిగింది.అదేవిధంగా ఈ పాఠశాల లో గతంలోపనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు ఎస్.వినోద్ కుమార్ మరియు వై.కరుణ కు ఆత్మీయ వీడ్కోలు చేసి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వినోద్,కరుణ లు మాట్లాడుతూ అర్పణపల్లి పాఠశాల తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రమాదేవి, ఎన్. నర్సింహారాజు, ఎమ్. నరసింహ స్వామి, బి.శ్రీను, యూ. ప్రణయ్ కుమార్, బి.సురేష్ కుమార్ ,టి.వి.బీజాయ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కేసముద్రం,మార్చి 07, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా,కేసముద్రం మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. డి. రాజు ఆదేశానుసారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మహిళల సాధికారత,సమానత్వం,హక్కులపై వివరణాత్మకంగా మాట్లాడారు. కళాశాలలో ఎకనామిక్స్ డిపార్ట్మెంట్లో లెక్చరర్ గా పని చేస్తున్న ఎండి. మున్నీ ని ప్రత్యేకంగా సత్కరించి, విద్యారంగంలో చేస్తున్న సేవలను ప్రశంసించారు. స్నేహితత్వం, సమాజంలోని మహిళల పాత్ర, నేటి యువత ఆలోచనా ధోరణుల గురించి ఆసక్తికరమైన చర్చలు జరిగాయి. మహిళల హక్కులపై మరింత అవగాహన పెంచేలా,సమాజంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు.

## కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...



**పాలేరు ఆర్సీ 07మార్చి (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ. 5.50 కోట్లను మంజూరు చేస్తూ ఉన్నత విద్యా ప్రభుత్వ సెక్రటరీ యోగిత్ రాణా ఈ నెల ఆరవ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. రూ. 5 కోట్లను నూతన భవన నిర్మాణానికి, రూ. 25 లక్షలను ల్యాబ్ పరికరాల కొనుగోలుకు, కంప్యూటర్లు, ఆఫీస్ పరికరాల కొనుగోలుకు మరో 25 లక్షలను మొత్తంగా రూ. 5.50 కోట్ల నిధులను కేటాయిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పోలీస్ కుటుంబ పిల్లల కోసం, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)**
తెలంగాణ పోలీసు కుటుంబాల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు సంబంధించి వెబ్‌సైట్ https://yipschool.in ను పోలీస్ స్కూల్ వెబ్‌సైట్‌తో పాటు సమగ్ర సమాచారంతో కూడిన బ్రోచర్‌ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్. ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్,ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఆర్.ఐలు సోములు, భాస్కర్, ఐటీ సెల్ ఎస్.ఐ అరుణ్, సిబ్బంది శ్రీధర్ మరియు రవి పాల్గొన్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లలో పోలీసు అమరుల కుటుంబాల పిల్లలకు మొదటి ప్రాధాన్యత. పోలీస్ కుటుంబాలు మరియు సాధారణ పిల్లలకు స్కూల్ అడ్మిషన్స్ జరుగును.
సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్‌ను కూడా దేశానికి ఒక రోల్ మాడల్‌గా ఉండేలా పిల్లలను తీర్చిదిద్దేల ఈ స్కూల్ ఉంటుందని ఎస్పీ అన్నారు.
విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంభించాలని, క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించడం స్కూల్ ప్రత్యేకత.

## జెడ్పీ హెచ్ ఎస్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించిన





### జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)**
జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజోలు ను సందర్శించి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అదేవిధంగా వార్షిక పరీక్షల నందు వచ్చే ఆన్సర్ బుక్లెట్ గురించి వివరించి, ఓఎంఆర్ షీట్ చూపిస్తూ విద్యార్థులు వాటిని ఏ విధంగా వినియోగించాలో తెలియజేశారు. అలాగే వార్షిక పరీక్షల నందు మంచి ఫలితాలు సాధించాలని, జిల్లాలో జరిగిన స్పెషల్ టెస్టుల మూలంగా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందని, ఇంకా ఏమైనా లోటుపాట్లు ఉన్న సరిదిద్దుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులను ఉద్దేశించి ఆయన అన్నారు. ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా పాఠశాల లో లోకాస్ట్ నోకాస్ట్ యూరినల్ యూనిట్ నీ సందర్శించి, దాని నిర్మాణంలో కృషి చేసిన పిడి కాశీనాథ్ ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, దామోదర్ , మోహన్,సురేష్, రాజేశ్వరి ,రవికుమార్, కాశీనాథ్, వసంత, భవాని, సతీష్ కుమార్, కిరణ్ కుమార్, నరేష్, ప్రభాకర్, శ్రీదేవి, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లి శ్రీనివాస్ రెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 07 (తరంగాలు)**
సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మహబూబాబాద్ టూ టౌన్ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ అల్లి శ్రీనివాస్ రెడ్డి. నిన్న మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో యశోద హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు అని తెలుపుటకు చితిస్తున్నాము. శ్రీనివాస రెడ్డి గత రెండున్నర మాసాలుగా బ్రెన్ స్ట్రోక్ వచ్చి కిమ్స్ మరియు యశోద హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతూ బతికించుకోవడం కోసం భార్య, కుటుంబ సభ్యులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ నిన్న మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో విశ్వాస విడిచినట్లుగా వైద్యులు ప్రకటించారు. కామ్రేడ్ శ్రీనివాసరెడ్డి విద్యార్థి దశ నుంచే వామపక్ష విద్యార్థి ఉద్యమంలోనూ తదనంతరం సిపిఎం పార్టీ



రాజకీయాలలో అనేక అనేక సంవత్సరాలుగా తనకిచ్చిన బాధ్యతల్ని క్రమశిక్షణగల కర్తగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూ పార్టీ ఎదుగుదల కోసం పనిచేశారు. కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి మరణ వార్త యావత్ సిపిఎం పార్టీ శ్రేణులను ఆందోళకు గురిచేసింది. కామ్రేడ్ శ్రీనివాసరెడ్డి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటరీ సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కమిటీ నాగయ్య సంతాపం ప్రకటించారు. ఎంత తారీకు 7/3/2025 ఉదయం 10 :30 గంటలకు అంతిమ యాత్ర వారి ఇంటి నుండి ప్రారంభం అవుతుంది ఈ ఈ అంతిమయాత్రలో పార్టీ శ్రేణులు మొత్తం కూడా భాగస్వాములు రావాలని పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నీచ్చారు. జోహార్లు కామ్రేడ్ అల్లి శ్రీనివాస్ రెడ్డి రెడ్ సెల్యూట్ కామ్రేడ్ అల్లి శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం పట్టణ కమిటీ నుండి విప్లవ జోహార్లు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

-సివిల్ కార్పోరేట్ ఏఈ క్రాంతి
-రైటర్ బస్తి సివిల్ డిపార్ట్మెంట్ లో మహిళలకు క్రీడా పోటీలు
-ఘనంగా మహిళా దినోత్సవం
-సందడే సందడి అంతా జోష్ మయం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 7 (తరంగాలు):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైటర్ బస్తి డిపార్ట్మెంట్లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మహిళా కార్మికులకు బాంబే సిటీ స్పూన్ లిప్పింగ్, మ్యూజికల్ చైర్, రన్నింగ్ లాంటి క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలను సివిల్





కార్పోరేట్ ఏఈ క్రాంతి జెటిఓ సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 118వ మహిళా దినోత్సవం ఒక చారిత్రాత్మకంగా ఉండాలని అన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా బంధించబడకుండా ఆర్థిక రాజకీయ సామాజికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. సమానత్వం కై కృషి చేయాలని వారు అన్నారు. మహిళలు లేనిది సమాజమే లేదని తెలిపారు. అందుకే మహిళలకు అభివృద్ధి లేకుండా ఏ దేశ అభివృద్ధి కూడా లేదని అన్నారు. అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందాలని ప్రపంచంలో ఏ రంగంలో చూసిన మహిళలపై ప్రధాన పై చేయిగా ఉన్నదని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్ ఏరియా కమిటీ నాయకులు కరుణ నాగలక్ష్మి పద్మ సంధ్య శాంత నరసింహ కృష్ణా రామకృష్ణ భగవాన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఐటీసీ ఎంఎస్‌కే వాటర్ మేళా

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 7(తరంగాలు):**
ఐటీసీ మిషన్ సునేరా కల్ సంస్థ మైరాడ వాష్ ఐ భాగస్వామ్యంతో వాటర్ మేళా-2025 ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. వర్షపు నీటి సంరక్షణ సమర్థవంతమైన నీటిపారుదల విధానాలు స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతపై నిపుణులు వివరించారు. నీటి వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యక్ష విత్తన బియ్యం(డి ఎస్ ఆర్) ప్రత్యామ్నాయ నాన ఎండబెట్టే పద్ధతులను అమలు చేయడం తీరును వివరించడం జరిగింది. ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం పాఠశాలలు అంగన్వాడీలలో హ్యాండ్ వాష్ ప్లాట్‌ఫామ్‌లు నీటి కనెక్షన్లను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలపై వివరించారు. ఐటీసీ ఎంఎస్‌కే ఎంతగా ప్రోత్సహిస్తుందో దానిపై పేర్కొనడం




జరిగింది. తడి వ్యర్థాల నిర్వహణ కోసం సోక్ పిట్స్ కిచెన్ గార్డెన్స్ వంటి చర్యలు గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ పర్యావరణ హితమైన వ్యవహారాలకు ఎలా దోహదపడతాయో ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ హెచ్ వి రాంప్రసాద్ మిస్టర్ టాటా రావు అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయం, లక్ష్మీ నారాయణమ్మ క్రిషి విజ్ఞాన్ కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్, రేవతి సిడిపిఓ లాంటి ప్రభుత్వ అధికారులతో పాటు పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు. ఐటీసీ



సంస్థ నుంచి మిస్టర్ చెంగల్ రావు చీఫ్ మేనేజర్-హెచ్ ఆర్, మిస్టర్ ఫాని డిఎంటి లీడర్, మిస్టర్ జయప్రకాశ్ రామస్వామి ప్రోగ్రామ్ మేనేజర్ ఐటీసీ ఎంఎస్‌కే పాల్గొన్నారు. కార్యక్రమంలో 200 మందికి పైగా రైతులు స్థానికులు జల సంరక్షణ వ్యవసాయానికి సంబంధించి ఉత్తమ పద్ధతులపై చర్చల్లో పాల్గొన్నారు.

ఎడిటర్ : రత్నం వారిరాజా RNI . TELTEL / 2022 / 83463 జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కొత్త వేత్తనాలు అమలు చేయాలి

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరోమార్చి 7 (తరంగాలు):** రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కనీస వేతనాలు అమలు చేయాలని జీవో నెంబర్ 22 ప్రకారం కొత్త వేతనాలు ఇవ్వాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ అన్నారు. హైదరాబాదులో కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ని శుక్రవారం కోట శివశంకర్ కలిసి వేతనాల విషయంతో పాటు తదితర సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కోట శివశంకర్ మాట్లాడుతూ కార్పొరేషన్ చేయడం వలన ప్రభుత్వానికి చాలా మేలు జరగడమే కాకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే వారందరికీ ఉద్యోగ భద్రత దొరుకుతుందని ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు సుమారు పది నెలల నుంచి ఔట్సోర్సింగ్ యాజమాన్యాలు జీతాలు ఇవ్వడం లేదని సరిగ్గా పీఎఫ్ లు ఈఎస్ఐలు కట్టడం లేదని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు నియామకాలు నిధులు అనే నినాదంతో విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులందరినీ న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# పేదరిక నిర్మూలన జకాత్ తోనే సాధ్యం

**-జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 7 (తరంగాలు):** సమాజంలో పేదరిక నిర్మూలన కోసమే ఇస్లాంలో జకాత్ తప్పనిసరిగా చేయడం జరిగిందని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ రామవరం శాఖా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా రామవరం నాగయ్య గడ్డ "జమ్ జమ్" మసీదులో ఆయన మాట్లాడుతూ ఇస్లాం మౌలిక విశ్వాసాలలో జకాత్ ఒకటని, ధనికులు సంవత్సరం పాటు తమ వద్ద నిలువ ఉన్న ధనంలో రెండున్నర శాతం జకాత్ స్వచ్ఛందంగా పేదలకు పంచాలన్నది అల్లాహ్ ఆదేశం అన్నారు. జకాత్ సమాజంలో ధనిక పేదల మధ్య తారతమ్యాన్ని దూరం చేస్తుందని కూడా అన్నారు. రంజాన్ మాసంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యధికం దాన ధర్మాలు చేసేవారిని తమ అనుచరులను కూడా చేయమని ప్రోత్సాహించే వారిని తెలిపారు. రంజాన్ ఉపవాసాల అసలు ఉద్దేశం కూడా ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా అనుభవించి ఆకలితో అలమటించే వారిని ఆదుకోవడానికేనని అన్నారు. రంజాన్ సహనం వహించవలసి మాసం అని సహనానికి ప్రతిఫలం స్వర్గం ఇది పేదసాదల పట్ల సానుభూతి వహించ వలసిన మాసం అని ముహమ్మద్ ప్రవక్త తెలిపారని పేర్కొన్నారు. పొరుగు వాడు పస్తులు ఉండగా కడుపు నిండా తిని నిదుర పోతే వారు విశ్వాసులే కాదు అన్న ప్రవక్త ముహమ్మద్ బోధనలను గుర్తుంచుకోండి దేవుడు ఇచ్చిన దాంట్లో పేదవారి కోసం ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. రేపు మరణానంతరం దైవ న్యాయస్థానంలో ప్రవేశ పెట్టే సాక్షి పొరుగు వాడేనని వారితో మంచితనంతో వ్యవహరించడం వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు ఖాసిం సెట్, రెహాన్, యాకుబ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి ప్రపంచానికి మార్గదర్శకం

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** మహిళా హక్కులు,సాధికారత, సమానత్వం కోసం శతబ్దాలుగా పోరాడుతున్న మహిళా మనులను స్ఫూర్తిగా తీసుకొని ఆనావా యితీగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని వరంగల్ జిల్లా టి ఎన్ జి ఓ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ నినాదంగా లింగ సమానత్వం కోసం చర్యలను వేగవంతం చేయడం ద్వారా మహిళలు అన్ని రంగాలలో పురోభివృద్ధి చెందడం జరుగుతుంది అని తెలిపారు. అదేవిధంగా అనాదిగా వస్తున్న లింగ వివక్షను రూపు మాపడం కోసం సమాజం లోని అందరూ పాటుపడాలని,మహిళలకు అవకాశం ఇస్తే,పురుషులకు దీటుగా అన్ని రంగాలలో ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా లోని మహిళా అధికారులు,ఉద్యోగ మహిళా మణులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా ఉద్యోగులకు ఏ విధమైన సమస్యలు ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ...మహిళా దినోత్సవ సంబరాలను ఇంత ఘనంగా నిర్వహించడం టి ఎన్ జి ఓ సంఘానికి సాధ్యమైందని కృతజ్ఞత తెలుపుతూ సమాజం లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ల పట్ల అందరూ ప్రతి కుటుంబంలో చిన్నప్పటి నుండే పిల్లలకు లైంగిక దాడుల పట్ల అవగాహన కల్పించాలని స్త్రీ,పురుష బేధం లేకుండా అందరిని సమభావం తో చూడాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు విధి నిర్వహణ తో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తద్వారా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించాలని కోరారు. వరంగల్ టి ఎన్ జి ఓ అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీ ప్రకారం వరంగల్ జిల్లా టి ఎన్ జి ఓ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసినందుకు మహిళా ఉద్యోగ మణులందరికి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా లోని మహిళా ఉద్యోగినులు వృత్తి పరంగా ఏమైనా సమస్యలు ఉన్న టి ఎన్ జి ఓ సంఘము ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,తమ వంతు బాధ్యత గా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,అదేవిధంగా రాష్టంలో ఎక్కడా లేని విధంగా కేవలం వరంగల్ జిల్లా లోనే కలెక్టర్,అదనపు కలెక్టర్ లతో సహా దాదాపూ తొంభయ్ శాతం మంది జిల్లా అధికారులు మహిళలే కావడం జిల్లా కు గర్వ కారణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్,జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం,అసోసియేట్ అధ్యక్షులు హేమ నాయక్,సిటీ అధ్యక్షులు శంకషి రాజేష్,జిల్లా మహిళా నాయకులు రమాదేవి,తిరుమల,రజిత,సునీత నాయర్, ప్రియాంక,మేఘన,అన్నపూర్ణ,మానస,శ్వేత,కృష్ణవేణి, కవిత, జిల్లా ఉపాధక్షులు రాజు,వెలిశాల రాజు, దుర్గారావు, నీలిమ,భవాని, భాగ్య, జీనత్, ఉష, మంజుల, కవిత తది తర నాయకులు పాల్గొన్నారు

# గాంధీ పథం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 7(తరంగాలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గాంధీ పథం ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఆవరణలో శుక్రవారం వేడుకలను నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ శారద ముందుగా కేక్ కట్ చేయించి శాంతి పావురాన్ని ఎగర వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శారద మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణిస్తూ ముందుకు పోవాలని సూచించారు. అన్ని రంగాల్లో ఉంటే జీవితం ఆనందమయంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులు కోలిండియా స్థాయి క్రీడలలో సత్తా చాటడం చాలా ఆనందంగా ఉన్నదని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీ పథం కన్వీనర్ చింతలచెరువు గిరీశం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**శజఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 07,తరంగాలు):** మండల కేంద్రంలో కుక్కల రాజు అనారోగ్యం తో మరణించినందున వారి పార్థివ దేహానికి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పింనారు. వారితో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం

**బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరోమార్చి 7(తరంగాలు):** మళ్లీ వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడడం ఖాయమని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు కొమరయ్య, అంజిరెడ్డి విజయం సాధించడంతో శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని లోతువాగు గ్రామ పంచాయతీలో వందరోజుల పని చేస్తున్న కూలీలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాలోత్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఇక ఆ ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. స్థానిక ఎన్నికలలోబిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలన వల్ల ప్రజలకు మోసమే తప్ప ఒరిగిందేమీ లేదని తెలిపారు. రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, బోనస్ రైతులకు ఇప్పటికీ అందలేదని నామ మాత్రమే రైతు భరోసా రైతుబంధు రుణమాఫీ చేశారని 15 నెలలు కావస్తున్న ఇప్పటికి రైతులకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లారపు శ్రీనివాసరావు కవిత కళాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

**- డా .పల్లెపాడు దామోదర్**



**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు** సమాజంలో జరుగుతున్న మోసాలపై వినియోగదారులు అవగాహనా కలిగి, అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు,కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) నేషనల్ సీనియర్ కార్యదర్శి డా.పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం ఉదయం హన్మకొండలోని ఎక్సైజ్ కాలనిలో జిల్లా వినియోగదారుల సలహా సంఘం ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా భారతదేశమంతటా అన్ని రాష్ట్రాలలో మార్చి 7 నుండి 15 తేది వరకు వినియోగదారుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహార పదార్థాలలో జరుగుతున్న కల్తీపై, పాల ఉత్పత్తులపై ప్రధానంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 19 రకాల పాల ఉత్పత్తులు అమ్మకాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థ ఉత్పత్తి చేస్తున్న విజయ పాలు మాత్రమే వినియోగదారులకు కనీస ప్రమాణాలు, నాణ్యత కలిగినవిగా గుర్తించామని అన్నారు. ప్రైవేట్ డెయిరీల ద్వారా జరుగుతున్నా పాల ఉత్పత్తి ప్రమాణాలు, నాణ్యత పాటించడంలేదని పాల ప్యాకెట్లపై ముద్రించిన ప్రకారం వెన్న శాతం, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండడానికి కలిపే హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడాలను మోతాదుకు మించి వినియోగిస్తున్నారని అన్నారు. ఈ పాలు చిన్న పిల్లలకు తాగించడం వలన అజీర్తి కలగడం, శరీరాకృతి మారిపోవడంలాంటివి జరుగుతుందని అన్నారు. వినియోగదారులు స్వచ్ఛమైన పాలు మాత్రమే వినియోగించడం మంచిదని సూచించారు. ప్రైవేట్ డెయిరీల నుండి నకిలీ పాలు విక్రయించడానికి వ్యాపారస్తులు ప్రయత్నం చేస్తున్నారని, ఒకే కంపెనీ 2,3 రకాల పేర్లతో పాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నారని, విజయ పాల పోలికలతో కొన్ని కంపెనీలు మార్కెటింగ్ చేస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారని, ఈ విషయాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్. హైమావతి,మల్యాల మనోహర్ రావు,జిల్లా వినియోగదారుల సలహా సంఘం సభ్యులు జ్యోత్స్న,విజయలక్ష్మి, అనూష,మంజుల,కవిరాజ్, సతీష్,నరేష్ పాల్గొన్నారు.

# నిజామాబాద్ సిపిగా సాయి చైతన్య ఐపీఎస్

-భూపాలపల్లి ములుగు ,వరంగల్ జిల్లాలతో ప్రత్యేక అనుబంధం

-మూడు జిల్లాల్లో నాలుగు సంవత్సరాలకు పైగా పనిచేసిన సాయి చైతన్య

-మేడారం జాతర నిర్వహణలో కీలకపాత్ర



**గణపురం, మార్చి 07 తరంగాలు:** శుక్రవారం జరిగిన బదిలీల్లో నిజామాబాద్ సిపిగా పోస్టింగ్ పొందిన పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ కు భూపాలపల్లి ములుగు, వరంగల్ జిల్లాలతో ప్రత్యేక అనుబంధం ఉంది భూపాలపల్లి జిల్లా కొత్తగా ఆవిర్భవించిన తర్వాత ట్రైనీ ఐపీఎస్ గా ఎంపికైన ఆయన గణపురం స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా 2018 మార్చి 22న బాధ్యతలు చేపట్టి మూడు నెలల కాలం గణపురంలో పనిచేశారు. అనంతరం ఆయన గ్రేహౌండ్ ఎస్పీగా వెళ్లారు. ఎ ఎస్ పి గా మొదటి పోస్టింగ్ కాటారంలో పనిచేశారు. తర్వాత ములుగు ఏ ఎస్పీ గా బదిలీపై వెళ్లారు. అక్కడ రెండు సంవత్సరాలకు పైగా పని చేసారు మేడారం జాతర నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.అనంతరం వరంగల్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ డిసిపి గా పదవి బాధ్యతలు చేపట్టారు. కొద్ది కాలమే వరంగల్ లో పని చేసిన అనంతరం హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి గా బాధ్యతలు చేపట్టారు. సుమారు రెండు సంవత్సరాల పాటు అక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి జరిగిన బదిలీల్లో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా పోస్టింగ్ పొందారు. ప్రస్తుతం అదే పోస్టులో కొనసాగుతుండగా శుక్రవారం జరిగిన బదిలీల్లో నిజామాబాద్ నూతన సిపిగా పోస్టింగ్ పొందారు.

## లాల్ సింగ్ తండా, సంధ్య తాండ గ్రామాలకు త్రాగు, సాగునీరు అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందించిన సిపిఐ మండల కార్యదర్శి బూక్యా నరసింహ.



**పాలేరు ఆర్సీ 07మార్చి (తరంగాలు).** సీపీఐ కూసుమంచి మండల సమితి ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణా శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం నందు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సి పి.ఐ పార్టీ. మండల నాయకులు అందజేశారు. భక్త రామదాసు ప్రాజెక్టు ప్రారంభం అయిన నాటి నుండి లాల్ సింగ్ తండాకు సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే భక్త రామదాసు ప్రాజెక్ట్ కు పైప్ లైన్ లింక్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యను పరిష్కరించాలని సీరియస్ గా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రికి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నరసింహా, జిల్లా సమితి సభ్యులు మల్లేష్, మండల నాయకులు శ్రీకాంత్,వీరన్న రవీందర్, నాగ, భానుసు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంది






-ఏక్షణంలో ఫోన్ చేసినా రక్షణ కల్పిస్తాం

-జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన

-ఘనంగా మహిళా దినోత్సవ సంబురాలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 7(తరంగాలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్, ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఏ క్షణంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేస్తే అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని అన్నిటిలో మహిళా శక్తి గొప్పదన్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత లెనినా తో పాటు నవీన్ సబితా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రమీల నాగరాజు లకు సన్మానం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొగాకు లక్ష్మి, సీడీపీఓ తార, స్కూల్ హెచ్.ఎం.జ్యోతిరాణి, టీచర్ పద్మ, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి,విజయ, అంజలి, నసీంమ్ పాషా, కళ్యాణి, శ్రీదేవిలను కూడా సన్మానం చేశారు. ఐ ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహ్మద్ ఖాసీం లు సారధ్యం వహించారు.

# కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలి

-సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్

వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ధర్నా




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను,రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు.మోడీ ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురాగా వాటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగం పోరాటం చేయడంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నామని చెప్పి దొడ్డి దారిన మరొక రూపంలో జాతీయ మార్కెట్ వ్యవసాయ ముసాయిదా బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని ఇది దేశ రైతాంగానికి గొడ్డలి పెట్టు అని వారు అన్నారు.ఈ బిల్లులో కనీస మద్దతు ధర హక్కు చట్టం గానీ కొనుగోలు గ్యారెంటీ గాని లేదని ఇది బడా కార్పొరేట్ లు అంబానీ ఆదానీలకు అనుకూలంగా తీసుకు వచ్చిన బిల్లు అని వారు విమర్శించారు.దేశం మార్కెట్ వ్యవస్థను బడా కార్పొరేట్లకు అనుకూలంగా మార్చడమే గాక రాష్ట్రాల హక్కులను కాలరాశి వేస్తుందని, చిన్న సన్నకారు రైతులను దెబ్బతీస్తుందని రైతులు సరైన ఉత్పత్తి ధరలు,పొందలేరని వారన్నారు.బడ్జెట్లో వ్యవసాయరంగానికి ఈ సంవత్సరం కూడా తక్కువ నిధులు కేటాయించిందని ఉపాధి హామీ పథకం కు నిధులు తగ్గించడంతోపాటు పని దినాలు కూడా తగ్గించిందని వారు ఆరోపించారు ఎఫ్ సి ఐ సీసీఐ నాఫెడ్ ఇలాంటి సంస్థలను కూడా ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నదని వారు అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రైతాంగ ప్రజా అనుకూల విధానాలు ప్రవేశపెట్టాలని లేదంటే రాబోవు రోజుల్లో మరొక పెద్ద రైతాంగ ఉద్యమ కార్యచరణ ఉంటుందని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్,గోనె కుమారస్వామి, ఈసంపల్లి బాబు,చిర్ర సూరి,ఇంద్రసేన, సుధమల్ల భాస్కర్, కోరబోయిన కుమార్,స్వామి,ఓదెల రాజయ్య ,హంసల్ రెడ్డి,సిహెచ్ నరసింహారెడ్డి,అయిత నగేష్,మైదంపాణి తదితరులు పాల్గొన్నారు.

# 18న కె.యు లో "యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు"ను జయప్రదం చేయండి.

-యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తున్న

-మోడీ ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటించండి!

-యూజీసీ నూతన ముసాయిదా ను వ్యతిరేకిస్తూ మార్చి 18న కె.యు లో "యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు"ను జయప్రదం చేయండి.

-పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ,ప్రధాన కార్యదర్శి అనిల్ సాయి బోలా




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని,ఇది భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలోని విద్యారంగం పట్ల వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయడమేనని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా తెలిపారు.శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పి డి ఎస్ యు)

ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి, కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా పృథ్వీ,అనిల్ లు మాట్లాడుతూ పి.డి.యస్.యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ మార్చి 18న కాకతీయ విశ్వ విద్యాలయంలో "యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు" నిర్వహిస్తున్నామని తెలిపారు.బిజెపి ప్రభుత్వం దేశంలోని విద్యావేత్తలను,మేధావును,ప్రజాస్వామికవాదులను,వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా ఏకపక్షంగా విద్యారంగంలో దేశ వ్యతిరేక,రాజ్యాంగ వ్యతిరేక సంస్కరణలకు పూకుంటున్నది. ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నల్లో విద్యా కాషాయీకరణే ధ్యేయంగా,దేశ లౌకిక వ్యవస్థ విచ్ఛిన్నమే లక్ష్యంగా దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీససే కుట్రపూరిత చర్యలకు ఒడిగడుతున్నది.నూతన జాతీయ విద్యా విధానం 2020, యూజీసీ నూతన ముసాయిరా 2025 తీసుకువచ్చి విద్యార్థుల్లో కుల,మత తత్వాలతో కూడిన మూఢత్వ భావాలను పెంపొందిస్తూ,ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక, మానవీయ లక్షణాలను సమాధి చేయచూస్తున్నది.యుజిసి నూతన ముసాయిదా రాష్ట్ర యూనివర్సిటీల మనుగడను, స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చుతున్నది.విశ్వవిద్యాలయాల్లోని వైస్ ఛాన్సలర్ (వి.సి)ల నియామక ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వాలకు,సెర్చ్ కమిటీలకు సంబంధం లేకుండానే రాష్ట్ర గవర్నర్లకు అప్పగించటం,విద్యారంగం పట్ల ఏమాత్రం బోధన అనుభవం లేని వారిని, వివిధ రంగాల్లోని బడా కార్పొరేట్ పారిశ్రామిక వ్యాపారవేత్తలను వి.సి లుగా నియమించుకునే వెసులుబాటును నూతన ముసాయిదాలో పొందుపరచడం తీవ్ర అభ్యంతరకరం.ఇలాంటి సంస్కరణలు విశ్వవిద్యాలయాలను క్రమంగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు కుట్రపూరితంగా కట్టబెట్టే చర్యలు.మోడీ ప్రభుత్వం దేశంలోని విశ్వవిద్యాలయాల అభివృద్ధికి,నాణ్యమైన బోధన పరిశోధనలకు సరిపడ నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నది.మరోవైపు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా,గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా,యువతకు ఉద్యోగా నోటిఫికేషన్లు వేయకుండా, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తిగా విస్మరించింది. కాబట్టి విశ్వవిద్యాలయాలను కుట్రపూరితంగా నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను విద్యార్థి లోకం సంఘటితంగా ప్రతిఘటించి,విశ్వవిద్యాలయాల స్వయంప్రతి పత్తిని కాపాడుకోవాలని పిలుపునిస్తున్నాం.మార్చి 18న కె.యు లో జరిగే "యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు" ముఖ్య వక్తలుగా కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్. కాత్యాయినీ విద్మహే,కేయూ ప్రొఫెసర్ వై.వెంకయ్య లు పాల్గొని ప్రసంగిస్తారని,అలాగే దేశంలోని వివిధ యూనివర్సిటీల నుండి పి.డి.ఎస్.యు. ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సదస్సుకు విద్యార్థులు,విద్యావేత్తలు,మేధావులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు,రాష్ట్ర నాయకులు పి.అనూష,కె.యు. అధ్యక్షులు బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య,జిల్లా నాయకులు గణేష్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.